నిత్యాన్నదాన ప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి చినముసిడివాడ కు చెందిన నర్సింగరావు దంపతులు రూ 1,00,000/-లు వీరికి ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి విక్రమ్ ఆదేశాల మేరకు సూర్యనారాయణ గుమస్తాకు విరాళం అందజేశారు. దాతలకు స్వామి దర్శనము అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి ప్రసాదాలను అందించారు.

నేడు మధురవాడలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-మధురవాడ : తేదీ 30.5.2025 శుక్రవారం ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు మధురవాడ సబ్ స్టేషన్ పరిధిలోగల వుడా కాలనీ 11కె.వి. ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలుపు చేయడం జరుగుతుందని విద్యుత్ జోన్3 మధురవాడ ఇ.ఇ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు : పోర్ట్ కాలనీ, ఎన్.జి.ఓ. కాలనీ, సుద్ద గెడ్డ ఏరియా, వాంబే కాలనీ,శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాలు విద్యుత్ వినియోగ దారులు దీనిని గమనించి తమతో సహకరించాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 63వ వార్డు కాకర్లవాని భగత్‌సింగ్ కూడలివద్ద దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడమైనది. గురువారం విశాఖ జిల్లా కార్యదర్శి గుదల రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులకు మేలు గత ఎన్నికల మేనిఫెస్టో చెప్పడం జరిగింది. ఎలక్షన్ ముందున్న మాటలు పక్కనపెట్టి విశాఖపట్నంలో 3లక్షలకు పైగా ఉన్న దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 400 యూనిట్లే మంజూరు చేయడం అన్యాయమని మండిపడ్డారు. దళితులకు బడ్జెట్ విషయంలో అన్యాయం జరిగిందని హెచ్చరించారు. ఇటీవల దళిత యువకులను తెనాలిలో రక్షకభటులు నడిరోడ్డుపై కొట్టడం అన్యాయ అన్నారు రక్షకభటులు ప్రజలకు రక్షణ కల్పించాలి తప్ప చట్టాన్ని చేతిలోకి తీసుకోవడాన్ని ఖండిస్తున్నాను ఎగ్జాగానికి పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలని విశాఖ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా దళిత నాయకులు జి.సింహమూర్తి, టి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగస్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న వాటిని పొడిగింపు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగస్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ కుటుంబ బంధాలను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-మల్కాపురం : ప్రతి ఒక్కరూ కుటుంబ బంధాలను కాపాడుకోవాలని, తల్లిదండ్రుల పట్ల, తోబుట్టువుల పట్ల, కుటుంబాల పట్ల బాధ్యతలను నెరవేర్చాలని ప్రముఖ కార్మిక నాయకులు, సామాజిక కార్యకర్త బి.సత్యానందం అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో బాలలకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో గురువారం ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ భారత సంస్కృతిలో కుటుంబమే బలమైన సంస్థ అని, దాని మూలాలను నిలబెట్టవలసిన ఆవశ్యకత అందరి పైన ఉందని అన్నారు. కుటుంబాలలో సంతోషం వెల్లి విరిస్తే దేశం సౌభాగ్యవంతంగా ఉంటుందన్నారు. కుటుంబ బంధాలను ప్రతిబింబించే కథలను తెలియజేశారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ ప్రసంగించారు. అనంతరం బాలలకు నాట్యంలో పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన నృత్యం అందర్నీ అలరించింది.

మన పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత

- ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ ఎల్ టి కల్నల్ నీరజ్ కుమార్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : మన పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత అని 13వ బెటాలియన్ ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ ఎల్‌టి కల్నల్ నీరజ్‌కుమార్ అన్నారు. గురువారం ఉదయం రుషికొండలోని గాయత్రి విద్యా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్ సీసీ వార్షిక శిక్షణ శిబిరం (ఎటిసి-4) కార్యక్రమంలో భాగంగా గ్రీన్ క్లైమేట్ టీం, జీవీఎంసీతో కలిసి హరిత విశాఖ సాధించడం కోసం మాట్లాడారు. విశాఖను హరిత నగరంగా తీర్చిదిద్దడానికి ఎన్ సీసీ కూడా పూర్తిస్థాయిలో కృషి చేస్తుందన్నారు. సమస్త జీవరాశిని కాపాడుకోవడం కోసం తమ వంతు కృషి చెయ్యాలని కోరారు. ప్రతి ఎన్ సీసీ క్యాడెట్ పర్యావరణ హితంగా జీవించాలని పిలుపునిచ్చారు. జివిఎంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యం కోసం తాము చేస్తున్న కృషిని వివరించారు. కాలువల్లో చెత్త వేయడం వల్ల జరిగే అనర్థాలు వివరించారు. విద్యార్థులు చెత్త నిర్వహణ గురించి నగరం లోని సమస్త ప్రజానీకానికి అవగాహన కల్పించేందుకు కృషి చెయ్యాలి అని కోరారు. ఆరు వందల మంది ఎన్‌సిసి క్యాడెట్స్ అంటే 600 కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు తనను ఆహ్వానించడం ఆనందదాయకం అని అన్నారు. జివిఎంసి సస్టైనబుల్ రిజిలియన్స్ యూనిట్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ స్వప్న మాట్లాడుతూ విపత్తుల సమయం లో సహాయక కార్యక్రమంలో ఎన్‌సిసి పాత్ర కూడా కీలకంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ వేసవి కాలంలో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. పిచ్చుకల సంతతిని పెంపొందించేందుకు గూళ్ళు ఏర్పాటు చేయాలని, ధాన్యం కంకుల కుచ్చులు తయారు చేసి అనువైన ప్రదేశం లో ఏర్పాటు చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఎస్ ఆర్ యు- జీవీఎంసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ దాట్ల వివేక్ వర్మ, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ స్వర్ణం, సుబేదార్ మేజర్ శ్రీనివాస్, సుబేదార్ సుహాస్ సింగ్, సునీల్ సింగ్ రవీంద్రసింగ్, అసోసియేట్ ఎన్‌సిసి అధికారులు కెప్టెన్లు భాస్కర్ అనంతరావు, ఎ.కళ్యాణ్ అశోక్, ఉమామహేశ్వరి, చీఫ్ ఆఫీసర్ వి.లత, లెఫ్టినెంట్లు బి.సన్యాసిరావు, సన్యాసినాయుడు, ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్స్ వెంకట్, గ్రీన్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కోరమాండల్ ఇంటర్నేషనల్ విశాఖపట్నం ప్లాంట్ రేఖా చిత్రాలు, వ్యాసరచన పోటీలు, నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-విశాఖపట్నం : కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యొక్క విశాఖపట్నం ప్లాంట్ రేఖా చిత్రాలను గీయడం (డ్రాయింగ్) మరియు వ్యాస రచన పోటీలతో సహా నీటి సంరక్షణ అవగాహన కార్యక్రమాలలో చురుకుగా నిమగ్నం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల పిల్లలు మరియు శ్రీహరిపురంలోని జీవిఎంసి హైస్కూల్ విద్యార్థులు సహా 100 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ అనుకూల జీవనంలో నీటి స్వచ్ఛత, కీలక పాత్రను సూచించే తామర, లిల్లీ మొక్కలతో అలంకరించబడిన, కొత్తగా అభివృద్ధి చేసిన నీటి నేపథ్య తోట "నీర్ తోట్టం" (వాటర్ గార్డెన్) ప్రారంభోత్సవంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ & హెడ్ - మాన్యుఫ్యాక్చరింగ్, వైజాగ్ జ్ఞాన సుందరం ఎంబీ పర్యావరణం, ఆరోగ్యం & భద్రత అధిపతి డి.నాగరాజు ఈ హెచ్ ఎస్ మేనేజర్ నాగార్జున కోరమాండల్ లేడీస్ అసోసియేషన్ సభ్యులు, పోటీలలో పాల్గొన్న పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి కోరమాండల్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు అరుణ్ లెస్లీ జార్జ్ మాట్లాడుతూ, "పర్యావరణ అనుకూల భవిష్యత్తును రూపొందించడానికి నీటి సంరక్షణ వంటి పర్యావరణ అంశాలపై యువతను నిమగ్నం చేయటం చాలా ముఖ్యం. డ్రాయింగ్, వ్యాస పోటీలు వంటి కార్యకలాపాలు విద్యార్థులలో అవగాహన, సృజనాత్మకత, బాధ్యతను పెంపొందించడానికి సహాయపడతాయి. ఈప్రయత్నాలు విద్యకు మించి, పిల్లలు తమ ఇళ్లలో, సమాజాలలో పర్యావరణ పరిరక్షణ రాయబారులుగా మారడానికి ప్రేరేపిస్తాయి. కోరమాండల్‌లో, మేము చిన్న వయస్సు నుండే పర్యావరణ నాయకత్వాన్ని పెంపొందించడం నమ్ముతాము. ఈ మనస్తత్వాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి మేము గర్విస్తున్నాము" అన్నారు.

తునివలస పంచాయతీలో పడకేసిన పారిశుధ్యం

విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలం తుని వలస పంచాయతీలో పారిశుధ్య లోపంవల్ల మురుకనీరు చెత్త ఎక్కడెక్కడ పేరుకుపోయి విషజ్వరాలు లాంటి వ్యాపిస్తున్నాయని తుని వలస మాజీ సర్పంచ్ టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్ ఏ ఎన్ మూర్తి పత్రికా ముఖంగా తెలియజేశారు. గురువారం సాయంత్రం గ్రామంలో పర్యటించి పలు సమస్యలు ప్రజల నుంచి తెలుసుకున్నారు. మొదటిగా ఆయన యాతపేటలో శిథిల వ్యవస్థలో ఉన్న మంచినీరు ట్యాంక్ ను పరిశీలించి మంచినీరు ట్యాంక్ చుట్టూ పేరుకు పోయిన పిచ్చి మొక్కలు చెత్తా చెదారం చూసి దీన్ని గురించి గ్రామ ప్రెసిడెంట్ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఆయన అక్కడి నుండే అధికారులకు ఫోన్ ద్వారా సమస్య గురించి తెలియజేశారు.ప్రెసిడెంట్ నివసిస్తున్న ఊర్లోనే ఇలా ఉండడం చాలా సిగ్గు చేటు అన్నారు. అలాగే అధ్వానంలో ఉన్న పాయలపేట సిసి రోడ్డు పరిశీలించారు.గ్రామ ప్రజలు ఆయనకు మంచినీరు సమస్య గురించి ,చెత్తాచెదారం పేరుకు పోయి శుభ్రం చేయట్లేదని తమ గోడు వినిపించుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఇన్ని సమస్యలతో బాధపడుతున్న ప్రెసిడెంట్ పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.ఇదే గ్రామంలో ప్రెసిడెంట్ కూడా నివసిస్తూ ప్రజల సమస్యలు కనిపించకపోవడం ఏంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సర్పాపరం గ్రామ టిడిపి అధ్యక్షులు చెరకాన ఆదినారాయణ,ఉప అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు,గ్రామ టిడిపి బూత్ కన్వీనర్ తట్టకోటి శ్రీనివాసరావు,గ్రామ జనసేన నాయకులు, గ్రామ టిడిపి నాయకులు, స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

పొగాకు అలవాటుతో మానవ మనుగడకే ముప్పు...

అవగాహన చేపట్టిన ఫలితం అంతంతమాత్రమే....

విశాలాంధ్ర-ఆనందపురం : పొగాకు ప్రాణానికి హానికరం అని తెలిసినా కూడా చాలామంది ఈ అలవాటుకు బానిసలు అవుతున్నారు స్టైల్ ఫ్యాషన్ పలు సరదాల కోసం మొదలైనవి చెడు అలవాట్లకు వ్యసనంగా మారి చివరికి ప్రాణాలే కోల్పోతున్నారని ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ జనరల్ సర్జరీ గాయత్రి మెడికల్ కాలేజీ హాస్పిటల్, విశాఖపట్నం డాక్టర్ ఏ.వి. సుభాస్ ఎం డి ఎస్ తెలిపారు. మనదేశంలో స్మోకింగ్ కారణంగా ప్రతి సంవత్సరం 13.5 లక్షల మంది మరణిస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయని, పొగ తాగడం వల్ల ఊపిరితిత్తుల వలు రకాల గుండె జబ్బులు, క్యాన్సర్, ఉదరకోశ క్యాన్సర్, తీవ్రమైన అనారోగ్యాలు దంత వ్యాధులు, క్షయ వ్యాధి అల్సర్, గ్యాస్ ట్రబుల్, వంటి పలు సమస్యలు ఎదురవుతున్నాయి.

పొగాకులో 72 రకాల క్యాన్సర్ రకాలు ఉన్నాయని చెబుతున్నారు : ప్రతి సంవత్సరం 80 కోట్ల, కిలోల విషపూరితమైన వ్యర్థాలను ఉత్పత్తి చేయడం వేలది రసాయనాలను గాలి నీరు నేలలోకి విడుదల చేయడం ద్వారా పొగాకును పెద్ద మొత్తంలో పండించడానికి వీటిని ఉపయోగించడం చేస్తున్నారు. పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజలకు ప్రమాదాన్ని సమాజానికి పర్యావరణానికి హాని కలిగించే పరిణామాలపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది మే 31వ తేదీన పొగాకు వ్యతిరేక దినంగా నిర్వహిస్తారు. పర్యావరణానికి హాని కలిగించే పొగాకు ఉత్పత్తులు వ్యర్థాలను పొగాకు ఉత్పత్తిదారులను బాధ్యులను చేయడానికి కఠినతరమైన విధానం మార్గదర్శకాలను రూపొందించడానికి ఉన్న విధానాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కూడా ప్రచారం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పొగాకు పండించడానికి దాదాపు 35 లక్షల హెక్టార్ల భూమి నాశనం అవుతుందని పొగాకు సాగు ప్రతి సంవత్సరం 2 లక్షల హెక్టార్ల అటవీ నిర్మూలన నేల క్షీణతకు కారణం అవుతుందని, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 4.5 లక్షల కోట్ల సిగరెట్ పీకలను సరిగ్గా పారేయడం లేదని తద్వారా ప్రతి సంవత్సరం 80 కోట్ల కిలోలు విష వ్యర్థాలను ఉత్పత్తి చేయడం వేలాది రసాయనాలను గాలి నీరు నేల్లోకి విడుదల చేయడం, పొగాకును పండించడానికి పెద్ద మొత్తంలో నీటిని ఉపయోగించడం జరుగుతుంది. పొగాకు వాడకం దాని వినియోగం ఊపిరితిత్తుల, సారపేటికకు ,నోరు, అన్నవాహిక, గొంతు, మూత్రాశయం, మూత్రపిండాలు, కాలేయం, కడుపు, క్లోమం, పెద్ద ప్రేగు ,గర్భాశయం ,అలాగే తీవ్రమైన లుకేమియా వంటి అనేక రకాల క్యాన్సర్లకు ఈ పొగాకే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. పొగాకు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా పర్యావరణాన్ని కూడా అనేక విధాలుగా ప్రభావితం చేస్తుందని పలువురు చెబుతున్నారు.

ధూమపానం మానేయడానికి చిట్కాలు : ధూమపాన విరమణకు సహాయపడతాయని, నికోటిన్ భర్తీ చికిత్సను ఉపయోగించడం, బాధ్యు వంటి ట్రిగ్గరింగ్ ప్రాంతాలను నివారించడం, పొగాకు కోరికలను నిరోధించడానికి చక్కెర లేని గమ్ లేదా గట్టి క్యాండీ నమలడం, పొగాకు కోరికను అధిగమించడానికి తన దృష్టి మరల్చుకుని పొగ రహిత ప్రాంతానికి వెళ్లడం మొదలగునవి.

రోజువారీ వ్యాయామం చేయడం చాలా మంచిది : ఒత్తిడిని తగ్గించడానికి లోతైన శ్వాస, కండరాల సడలింపు, యోగా మరియు సంగీతం వంటి ప్రత్యామ్నాయ సడలింపు పద్ధతులను ప్రయత్నించడం ద్వారా అలవాటును దూరం చేసుకోవచ్చు.

- డాక్టర్ ఏ.వి. సుభాస్, ఎండిఎస్, ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ డెంటల్ సర్జరీ, గాయత్రి మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ విశాఖపట్నం

ఈఓ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి త్రినాధరావు వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు, పరిశీలనలు చేశారు. శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం సింహాచలం.గురువారం శ్రీస్వామి వారి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బందారు రాంబాబు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిఎస్ రామరాజు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు వారి బృందంతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. భక్తులు క్యూ లైన్ లో వర్షాలు కారణంగా భక్తులు ఏవిధమైన ఆ సౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఈఈ రాంబాబును ఆదేశించారు. స్వామి వారి దేవస్థానం కు వచ్చే భక్తులకు మరింత నాణ్యత కూడిన ప్రసాదం అందించాలని నాణ్యతా ప్రమాణాలు తూచా పాటించాలని ఆలయ సిబ్బందిని ఈవో వెంకట త్రినాధరావు ఆదేశించారు. వివిధ ఆయన ప్రసాదాల వంటిల్ కౌంటర్లను తనిఖీ చేశారు. అక్కడ సిబ్బంది పని తీరును గమనించారు. భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. ప్రసాదాల స్టోరేజ్ ఇరుకుగా ఉండడాన్ని గమనించారు. అదనపు కేంద్రం లోకి మార్చాలని ఆదేశించారు వీరితో ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు ,డిప్యూటీ ఇంజనీర్ డివిఎస్, రామరాజు ఆలయ పర్యవేక్షకులు జి వి ప్రసాద్, పి ఆర్ ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

సచివాలయాల్లో ఉత్సాహంగా సాగిన యోగా శిక్షణలు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : యోగాంధ్ర - 2025 వేడుకల్లో భాగంగా గురువారం జిల్లాలోని సచివాలయాల పరిధిలో నిర్వహించిన తొలి రోజు యోగా శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగాయి. ఒక్కో సచివాలయం పరిధిలో మూడు ప్రాంతాలు గుర్తించి 9 మంది ట్రైనర్ ఆఫ్ ట్రైనర్లు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందజేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తర్ఫీదు పొందారు. శుక్రవారం, శనివారం కూడా శిక్షణ తరగతులు జరుగనున్నాయి. తదుపరి దశలో వీరంతా సాధారణ పౌరులకు శిక్షణ అందజేస్తారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ తరగతుల ప్రక్రియను జిల్లా క్రీడా అధికారిణి జూన్ గ్యాలియట్, ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రూప్స్ లక్ష్మీ భాయి పర్యవేక్షించారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం... విస్తారంగా కురుస్తున్న వర్షాలు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం తో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఓవైపు రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించగా, మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. అల్పపీడనం ఉత్తరం వైపు కదులుతుందని, రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది, భారీ వర్షాల నేపథ్యంలో ఆకస్మిక వరదలు, కోస్తాంధ్రలో భారీ వర్షాలతో పాటుగా, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆకస్మిక వరదల అవకాశం ఉంది. గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల్లో కొట్టుకుపోయే కేసులను తగ్గించడానికి, ప్రమాదాన్ని కలిగించే నీటి వనరుల తక్షణం గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేసారు.

టిడిపికి రూ.25 లక్షలు విరాళం అందజేసిన దక్షిణ నియోజకవర్గం బాధ్యులు సీతంరాజు సుధాకర్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : కడప జిల్లాలో జరుగుతున్న మహానాడు సందర్భాన్ని పురస్కరించుకొని స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మహానాడు కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం బాధ్యులు సీతంరాజు సుధాకర్ తెలుగుదేశం పార్టీకి 25 లక్షలు రూపాయలు చెక్కును పార్టీకి విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పులికేటి నారాయణరావు విల్లూరి భాస్కరరావు గొలగాని వీరారావు గోడి నరసింహ చారి దక్షిణ నియోజకవర్గం వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో నమోదైన కరోనా మరణం!

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 64 ఏళ్ల వ్యక్తి మృతి చెందినట్లు తెలిసింది. రాష్ట్రంలో రోజురోజుకి కరోనా కేసులు నమోదవుతున్న వేళ విశాఖలో కూడా కరోనా కేసులు నమోదవుతున్నాయి. కరోనాపై అప్రమత్తమైన జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే కేజీహెచ్‌లో విమ్స్‌లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు.

చంద్రబాబుకు సీఎంగా కొనసాగే అర్హత లేదు

మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్య ప్రదాతగా సేవలందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం కార్యకర్త కుమార్తెకు రూ.12000 ఆర్థిక సాయం చేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి సమక్షంలో గురువారం ఆ వార్డు బూత్ ప్రెసిడెంట్ అంబటి అప్పలరాజు కుమార్తె ప్రవంతి ఇంటర్లో చేరేందుకు రూ.12,000 ఫీజును తన సొంత నిధులిచ్చి ప్రోత్సహించారు. ప్రజలే కాదు కార్యకర్తలు కూడా దేవుళ్లుగా భావిస్తూ ఓ పక్క పార్టీ బలోపేతం తో పాటు తన సేవ ను విస్తృతం చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ ప్రశంసలుఅందుకుంటున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ కి అందించిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖరరెడ్డి, తనయుడు జగన్మోహన్ రెడ్డి, పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యాన్ని పేదలకు అందించారన్నారు. పేద విద్యార్థులకు లింగారం బలోపేతం అవుతారని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధించవచ్చునన్నారు. కాని ముఖ్యమంత్రిగా అందలం ఎక్కిన చంద్రబాబు నాయుడు మోసపూరిత ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను, విద్యార్థుల్ని మోసం చేస్తే వారి తిరుగుబాటును కూటమి తట్టుకోలేదని హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేకపోతున్నా చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని జనసేన పవన్ కళ్యాణ్ కాని బిజెపి కాని అధిరోహించాలన్నారు. ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డి నే చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు అవినీతిరహితంగా ప్రజల ఖాతాల్లో వేసినవేసిన ఘనత జగనన్నదేనన్నారు. కాని చంద్రబాబు కేవలం తన వ్యయం చౌదరిలకు మాత్రమే బలోపేతం చేసే ప్రభుత్వంలో మునిగిపోయారన్నారు. ఇక పేదలకు ఇచ్చిన హామీలు కాని, రాష్ట్ర అభివృద్ధి వదిలి రెడ్ బుక్కు రాజ్యాంగం నడుపుతున్న నారా లోకేష్ ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి వర్గం పై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. ప్రజలు ఒక సంవత్సరం పాలనలోనే విసిగిపోయారని, మళ్లీ వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అన్నీ వర్గాల ప్రజలకు నిలుస్తారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల భరత్, ఎల్లమాంబ టెంపుల్ చైర్మన్ లండా రమణ, వైసీపీ సీనియర్ నాయకులు లింగం శ్రీను, సౌత్ సేవ దళ అధ్యక్షులు గుండు ఏడుకొండలు, 35వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి,39 వార్డు %c% బూత్ కమిటీ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్, 30వ వార్డ్ ఇన్‌చార్జ్ దశమంతుల చిన్ని, దూడ అప్పారావు, సూరడా లక్ష్మణ్ రావు, వాసుపల్లి రాజు, చింతకాయల వాసు, గనగళ్ళ రామరాజు, చింతకాయల వాసు, చేపల రాజు పాల్గొన్నారు.

31న బీచ్ రోడ్‌లో 3వేల మందితో సూర్య నమస్కారాలు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : జూన్ 21న విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయుష్ విభాగం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం మూడు వేల మందితో సూర్య నమస్కారాలు చేయనున్నట్లు ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రూప్స్ భాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.కె. బీచ్ రోడ్డులో కాళీమాత ఆలయం ముందు భాగంలో ఆ రోజు ఉదయం 6.00 నుంచి 7.00 గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి అన్ని యోగా అసోసియేషన్ లు వారికి సమాచారం అందించామని, వారితో పాటు సాధారణ పౌరులు కూడా భాగస్వామ్యం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో నగర ప్రజలు, వివిధ సంస్థల సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.